
మియాపూర్‌లో.. దుర్గాదేవికి ప్రత్యేక అలంకారం


రాయదుర్గంలోని మండపం వద్ద ..


శ్యామ్‌లేట్‌వీధిలోని ఊరపోచమ్మ ఆలయంలో..


జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లోని ఆలయంలో పెద్దమ్మ, మైసమ్మ అమ్మవార్లు


గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో..


శివసాయిక్షేత్రంలో చండీహోమం పూర్ణాహుతి


రాయదుర్గంలో మండపం వద్ద కుంకుమార్చన

మహిషాసురమర్దినిగా..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఆలయాలు, మండపాల వద్ద పూజలు, అర్చనలు అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు చేశారు. గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో చండీహోమం, నవ చండీయాగం సమాప్తిగా శుక్రవారం పూర్ణాహుతి చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. – గచ్చిబౌలి/రాయదుర్గం


జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లో.. రాజరాజేశ్వరీమాత


ఊరపోచమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


మియాపూర్‌లో..అమ్మవారి పూజలో మాజీ కార్పొరేటర్‌ సాయిబాబా


కొండాపూర్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో.. ఎమ్మెల్యే గాంధీ

సన్మానం



చందానగర్‌: పీఆర్‌టీయూ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు మహేందర్‌రెడ్డిని శుక్రవారం చందానగర్‌ కార్పొరేటర్‌ మంజుల రఘునాథ్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, రమేష్‌, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందజేత

గచ్చిబౌలి: ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని పీఏసీ చైర్మన్‌, ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 50 మందికి సీఎంఆర్‌ఎఫ్‌ ద్వారా మంజూరైన రూ.21.34 లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభాగ్యులకు, నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చంద్రకాంత్‌రావు, రాజేందర్‌, శ్రీనివాస్‌, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, ప్రసాద్‌, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు పీఏసీ చైర్మన్‌, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ విజయానికి ప్రతీకగా చేసుకునే దసరా పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని కోరారు.

బాధ్యతలు స్వీకరణ



మియాపూర్‌: మియాపూర్‌ పోలీస్‌స్టేషన్‌ నూతన ఎస్‌హెచ్‌ఓగా కె. క్రాంతికుమార్‌ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్న ఎస్‌హెచ్‌ఓ దుర్గా రామలింగ ప్రసాద్‌ సైబర్‌ క్రైమ్‌కు బదిలీ అయ్యారు. క్రాంతి కుమార్‌ ఇంతకు ముందు జగద్గిరిగుట్ట పీఎస్‌ ఎస్‌హెచ్‌ఓగా ఉన్నారు.

నేడు లక్ష పుష్పార్చన

రాయదుర్గం: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో శనివారం లక్షపుష్పార్చన, ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వాహక ప్రతినిధి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆలయంలో ఉదయం సాయిబాబాకు కాగడ హారతితో పూజలు ప్రారంభమవుతాయి.

పెరిగిన పూలు, పండ్ల ధరలు





శేరిలింగంపల్లి: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పండ్లు, పూలు, గుమ్మడికాయల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బంతిపూలు కిలో రూ.80 నుంచి రూ.100 వరకు పలకగా, గుమ్మడికాయలు రూ.40 నుంచి రూ.50 కిలో చొప్పున విక్రయిస్తున్నారు. బంతిపూల మూర రూ.40 గా విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఇళ్లలో పూజలతో బాటు వాహనాల పూజకు ప్రాధాన్యత ఇవ్వడంతో పూలు, పండ్లు, గుమ్మడికాయలు తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సి వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.





కనువిందు.. నృత్యాభినయం



మాదాపూర్‌: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బెంగుళూరుకు చెందిన ఐక్యం కళాకారులు భరతనాట్య ప్రదర్శనతో అలరించారు. గణేశ పంచరత్న, కంజదళాయతాక్షి, దేవీస్తుతి, ఓంకార రూపిణి, తిల్లాన తదితర అంశాలను రాహుల్‌, అనఘ, ప్రకాశ్‌, నేహ ప్రమోద్‌, అనూష, వంద్య మహేశ్‌, అన్వేష, శుభ, సాత్విక సురేష్‌ ప్రదర్శించారు. శంకరానంద కళాక్షేత్ర పద్మశ్రీ డాక్టర్‌ ఆనంద శంకర్‌ జయంత్‌ శిష్యబృందం నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. దాదాపు 40 మంది కళాకారులు పాల్గొన్నారు. గాత్రం శ్వేతాప్రసాద్‌, మృదంగం శ్రీధరాచార్య, వయోలిన్‌ సాయికోలంకల సహకారమందించారు.

14న ఎఫ్‌డీడీఐ స్నాతకోత్సవం

రాయదుర్గం: ఫుట్‌వేర్‌ డిజైన్‌ అండ్‌ డెవలప్‌మెంట్‌ ఇన్‌స్టిట్యూట్‌ స్నాతకోత్సవాన్ని ఈనెల 14వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ ప్రాంగణంలోని ఆడిటోరియంలో ఎఫ్‌డీడీఐ నాల్గవ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్‌ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్‌, వాకరూ సీఈఓ వి నౌషాద్‌ పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీడీఐలో కోర్సులు పూర్తి చేసిన వారికి డిగ్రీ పట్టాలతో పాటు బంగారు, వెండి పతకాలు అందిస్తారు.



బాలుడు అదృశ్యం


ప్రేమ్‌సాగర్‌

మియాపూర్‌: బాలుడు అదృశ్యమైన సంఘటన మియాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...గోకుల్‌ ఫ్లాట్స్‌ కాలనీకి చెందిన ప్రేమ్‌సాగర్‌(16) గురువారం ఉదయం 9 గంటలకు ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ప్రేమ్‌సాగర్‌కు మాటలురావు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద విచారించినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లి మాధవి మియాపూర్‌ పోలీసులకు ఫిర్యాదు చే యగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాలుడి ఆచూకీ తెలిస్తే మి యాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

దుస్తులు పంపిణీ

ఆల్విన్‌కాలనీ: విజయదశమిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్‌ డివిజన్‌లోని జీహెచ్‌యంసీ సిబ్బందికి శుక్రవారం కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి కొత్త దుస్తులు పంపిణీ చేశారు.

